www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 25 జూన్ 2025



ఎస్వీయూలో యుకె డిప్యూటీ హై కమిషనర్

ప్రజాశక్తి - క్యాంపస్ : యస్వీయును మంగళవారం యునైటెడ్ కింగ్‌డమ్ డిప్యూటీ హైకమిషనర్ విన్ ఓవెన్ సందర్శించారు. యుకె, ఆంధ్రప్రదేశ్ మధ్య బలమైన సంబంధాలను పెంపొందించడం ఈ పర్యటన లక్ష్యమని, ఇందులో భాగంగా విద్య, సాంకేతికత, ఆర్థిక అభివృద్ధి రంగాలను పరిశీలిస్తామని ఓవెన్ తెలిపారు. విద్యావృద్ధి ఆవిష్కరణలకు ప్రయోజనం చేకూర్చడానికి, కృత్రిమ మేధస్సు, జీవ శాస్త్రాలతో సహా వివిధ రంగాలలో యు.కె నైపుణ్యాన్ని ఉపయోగించుకోవడంలో డిప్యూటీ హై కమిషనర్ ఆసక్తిని వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ భారతీయ సంస్థలు, పరిశ్రమలతో బలమైన భాగస్వామ్యాలను నిర్మించడానికి యు.కె అంకితభావాన్ని పునరుద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్ డైనమిక్ విద్యా దృశ్యాన్ని, అభివృద్ధి చెందుతున్న ఐటి రంగంలో సహకారానికి అపారమైన అవకాశాలను ఈ సందర్భంగా చర్చించారు.

మామిడి రైతుల ఘోష

ధర లేక.. కాయ కోయలేక..!

▪ తోటల్లోనే రాలి కుళ్లుతున్న మామిడి ▪ వ్యాపారుల సిండికేట్ ▪ ప్రభుత్వం ఆదేశించినా ఫలితం శూన్యం ▪ ఫ్యాక్టరీల వద్ద రైతుల పడిగాపులు

ఫ్యాక్టరీల వద్ద బారులు తీరిన మామిడి లోడ్ ట్రాక్టర్లు

ప్రజాశక్తి - రామచంద్రపురం (దామలచెరువు)

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి పంట అధిక దిగుబడి రావడం, మద్దతు ధరలు లేక, చెట్లు నుండి పక్వానికి వచ్చిన మామిడికాయలు కోయలేక.. కోసిన మామిడి పంటను కొనే వాళ్ళు లేక, చెట్లు నుండి కిందపడి మామిడి తోటలు మొత్తం కుళ్ళు వాసనతో నిండి పోతున్నాయి. ఈ ఏడాది తోతాపురి రకం మామిడి కాయలకు కిలోకు రూ.4 సబ్సిడీని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దాంతో కలిపి కిలో రూ.12 మద్దతు ధర రైతులకు అందాలని స్పష్టం చేసింది. అయినా ఫ్యాక్టరీ యాజమాన్యాలు కిలో రూ.5కు మించి కొనడం లేదు. అధికారులు ఎంతగా ప్రయత్నించినా రైతులకు మద్దతు ధర ఇప్పించలేకపోతున్నారు. పొరుగున ఉన్న తమిళనాడులోని కృష్ణగిరిలో కిలో రూ.4కే కాయలు లభిస్తున్నప్పుడు ఇక్కడ రూ.8 ఎందుకివ్వాలని ఫ్యాక్టరీలు ప్రశ్నిస్తున్నాయి. 'మా అవసరాన్ని బట్టి కాయలు కొంటాం. కచ్చితంగా ఈ ధరకే కొనాలంటే ఎలా?' అని అంటున్నాయి. చాలా ఫ్యాక్టరీలు కిలోకు రూ.5 మాత్రమే ఇస్తున్నాయి. కొన్ని ఫ్యాక్టరీలు రూ.నాలుగే ఇస్తున్నాయి. ర్యాంపులు, మండీల్లో కిలోకు రూ. మూడు ఇస్తూ.. అందులోనూ కమీషన్ లాగేస్తూ.. డబ్బులు మూడు నెలలు తర్వాత ఇస్తామని రైతులకు బాకీ పెడుతున్నారు. దీంతో రైతులు ర్యాంపులకు వెళ్లడం లేదు. ఫ్యాక్టరీల ఎదుట ట్రాక్టర్ల లోడ్లతో రైతులు బారులు తీరి కనిపిస్తున్నారు. ఫ్యాక్టరీలు కూడా రోజుకు వందకు మించి టోకెన్లు ఇవ్వడం లేదు. దీంతో కొంతమంది రైతులు మామిడి పంట ఆదాయాన్ని పూర్తిగా వదులుకున్నారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 2.80 లక్షల ఎకరాల్లో తోటలున్నాయి. వేలాదిమంది రైతులు మామిడి పంటపై ఆధారపడ్డారు. గతంలో పైసా పెట్టుబడ లేకుండా ఏడాదికి ఒకసారి లాభాలు ఆర్జించేవారు.

ఐదేళ్లుగా సాగు నిర్వహణ భారం పెరిగింది. ఎకరా సాగుకు రూ.25వేల నుంచి రూ.30వేల వరకు ఖర్చవుతోంది. ప్రస్తుతం టన్ను రూ.2వేలకు అమ్మినా పెట్టుబడి రాని పరిస్థితి. మరోపక్క కూలీలు దొరకడంలేదు. పొరుగు మండలాల నుంచి రప్పిస్తున్నారు. ఏదో బాధపడి కోయించినా రవాణా తలనొప్పిగా తయారైంది. ట్రాక్టర్‌లో రెండున్నర టన్నుల కాయలు మాత్రమే తరలించే వీలుంది. రవాణా, కూలీలు, ఇతర ఖర్చులు కలిపి రూ.11వేలు ఖర్చులు అవుతున్నాయి. వ్యయ ప్రయాసలకోర్చి తరలించినా జ్యూస్ ఫ్యాక్టరీ వద్ద రెండు, మూడు రోజులు నిరీక్షణ తప్పడంలేదు. దీనికితోడు ట్రాక్టర్‌కు రోజు వెయిటింగ్ ఛార్జీ రూ.2వేల నుంచి రూ.3వేలు ఇవ్వాల్సి వస్తోంది. ఈలోగా కాయ పక్వానికి వచ్చి ట్రాక్టరులోనే మాగిపోతున్న పరిస్థితి దాపురిస్తోంది.

తోతాపురి మామిడికాయలు అమ్ముకోవడానికి రైతులు అగచాట్లు పడుతున్నారు. గుజ్జు పరిశ్రమల యజమానులు, సప్లయర్లు, వ్యాపారులు సిండికేటుగా ఏర్పడి మామిడి రైతులకు చుక్కలు చూపిస్తున్నారు. రైతులు గుజ్జు పరిశ్రమల వద్ద టోకెన్ల కోసం బారులు తీరుతున్నారు. ర్యాంపుల వద్ద పరిమితంగా కొనుగోలు చేస్తుండడంతో అల్లాడుతున్నారు. మండీల్లో కొందరు టన్ను తోతాపురి రూ.2వేల నుంచి 2,500కు కొనుగోలు చేస్తున్నారు. కోతకూలి, రవాణా ఖర్చులు రాకున్నా రైతులు గత్యంతరం లేక అమ్మేస్తున్నారు. ప్రభుత్వ సబ్సిడీ టన్నుకు రూ.4వేలు వస్తుందనే ఆశతో గుజ్జు పరిశ్రమలకు సరఫరా చేయడానికి రైతులు మొగ్గుచూపుతున్నారు. అక్కడ వారం పది రోజుల వరకు టోకెన్లు ఇచ్చేశామని చెబుతుండటంతో ఆందోళన చెందుతున్నారు. అన్ని రోజులు వేచి చూస్తే తోటల్లో కాయలు పనికిరావంటున్నారు. నాణ్యతగల నీలం కాయలు టన్ను రూ.15వేలకు వ్యాపారులు కొంటున్నారు. అందులో పడే చిన్నసైజు కాయలు టన్ను రూ.2 వేలకు అమ్ముడుపోతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే పులివర్తి నాని, కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, ఉద్యానవన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు, ఉద్యానశాఖ అధికారులు రైతులను ఆదుకోవాలని ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది.

జిల్లాలో 1,901.875మెట్రిక్ టన్నుల తోతాపురి మామిడిని గుజ్జు పరిశ్రమలు సేకరించినట్లు జిల్లా ఉద్యానశాఖాధికారి దశరథరామిరెడ్డి తెలిపారు. నవ క్వాలిటీ ఫుడ్స్(ఎర్రావారిపాళెం) వేచి ఉండాల్సిన సమయం 15 గంటలు, రాసా ఫుడ్స్ (బీఎన్‌కండ్రిగ) 24 గంటలు, లియాన్ ఫుడ్స్(పుత్తూరు) 10 గంటలు. టాసా ఫుడ్స్(నారాయణవనం) 16 గంటలు, శ్రీవర్ష ఫుడ్స్(రేణిగుంట) 2 గంటలు, శ్రీదేవరాజు ఆగ్రో ఫుడ్స్(కేవీబీపురం) 18 గంటలు, క్యాప్రికాన్(సత్యవేడు) 18 గంటలు, సుప్రీం క్వాలిటీ ఫుడ్స్ (పాకాల) 30 నుంచి 40 గంటలపాటు వాహనాలు వేచి ఉండాల్సి వస్తోందని రైతులు తెలుపుతున్నారు.

తోతాపురి టన్ను 2 వేలు.. అదీ అప్పుకు

తోతాపురి మామిడికాయలను టన్ను 2000 రూపాయలకి ఇస్తే కొనుక్కుంటాం ఆ డబ్బు కూడా 3 నెలలకు ఇస్తాం.. ఇష్టముంటే అన్లోడ్ చేయండి, లేకపోతే తీసుకెళ్లండి అని దామలచెరువు, చంద్రగిరి, మ్యాంగో మార్కెట్లో వ్యాపారస్తులు, ట్రేడర్స్, ర్యాంపుల యజమానులు అంటున్నారు.

- పి జయదేవ్, మామిడి రైతు, జంగాలపల్లి

మూడు రోజులు పడి కాపులు కాయాల్సి వస్తోంది

తోతాపురి మామిడికాయల లోడును ట్రాక్టర్ల ద్వారా ఫ్యాక్టరీలకు, మార్కెటుకు తీసుకొస్తే అన్లోడ్ చేసుకోవడానికి మూడు రోజులు నిరీక్షణ చేయాల్సి వస్తోంది. మాతోపాటు మామిడి రైతులు కూడా తిండి తిప్పలు లేకుండా పడికాపులు కాస్తున్నారు. ట్రాక్టర్ల యజమానులు ఒక్క బాడుగకు వచ్చి 3 రోజులు పాటు ఫ్యాక్టరీల వద్ద ఉండిపోతే నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- మునిరత్నం నాయుడు, డ్రైవర్ సిద్దయ్య గారి ఇండ్లు

పెట్టుబడి రాక.. అప్పుల పాలవుతున్నాం

మామిడి పంట సాగుకు ఏడాదికి 25 వేల నుండి 30 వేల రూపాయల వరకు ఖర్చు చేస్తున్నాం. పంట దిగుబడి బాగా వచ్చింది. కానీ కనీస మద్దతు లేక... సాగుకు పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాక వడ్డీ కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం మామిడి రైతులకు ఆర్థిక సహాయం చేసి ఆదుకోకపోతే.. ఆత్మహత్యలే శరణ్యం.

- నాగరాజు, మామిడి రైతు, గొల్లపల్లి

ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకోవాలి

ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని. మామిడి రైతులను ప్రభుత్వం పంటకు మద్దతు ధర కల్పించేలా.. ప్రత్యేక చర్యలు తీసుకొని ఆదుకోవాలి. గుజ్జు ఫ్యాక్టరీ యజమానులు, వ్యాపారస్తులు సిండికేట్ అయిన వారిపై పోలీస్ కేసులో నమోదు చేయాలి. ఫ్యాక్టరీలను సీజ్ చేయించాలి. అలా చేయకపోతే మామిడి రైతులు పూర్తిగా నష్టాల్లో కూరుకుపోతారు. ప్రభుత్వం ప్రతి ఫ్యాక్టరీ, మార్కెట్, ర్యాంపులు వద్ద ప్రత్యేక అధికారులను నియమించి, మద్దతు ధరకు కొనేటట్లు చూడాలి.

- చెన్నకేశవులనాయుడు, తూర్పుపల్లి

విషాహారంతో విద్యార్థులకు అస్వస్థత

నాలుగు రోజుల కిందట పులియబెట్టిన పిండితో అల్పాహారంగా ఇడ్లీలు

బీసీ సంక్షేమ హాస్టల్ బాలురకు వాంతులు, కడుపునొప్పి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : విషాహారం తిని విద్యార్థులు అస్వస్థకు గురైన సంఘటన మంగళవారం పట్టణంలోని బీసీ బాలుర సంక్షేమ హాస్టల్లో చోటు చేసుకుంది. వివరాల్లోకి స్థానిక స్వర్ణముఖి నది కరకట్టకు ఆనుకుని ఉండే బీసీ బాలుర హాస్టల్లో 64 మంది విద్యార్థులు ఉంటున్నారు. వీరికి మంగళవారం ఉదయం అల్పాహారంలో భాగంగా ఇడ్లీ, చట్నీ అందించారు. అది తిన్న 16 మంది విద్యార్థులకు వాంతులు, కడుపు నొప్పితో పాటు అస్వస్థత ఏర్పడింది. దీంతో వారిని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం వారు బాగానే ఉన్నారని వైద్యులు తెలిపారు. నాలుగు రోజుల కిందట పులియబెట్టిన పిండిని అల్పాహారానికి వినియోగించడంతో ఈ పరిస్థితి తలెత్తిందని విద్యార్థులు తెలిపారు.

వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

విషాహారం అందించి 16 మంది విద్యార్థుల అస్వస్థకు కారణమైన బీసీ హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని విద్యార్థి, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను నాయకులు పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, వెంకటేష్,

విద్యార్థులను పరామర్శిస్తున్న అంగేరి పుల్లయ్య

పిడిఎస్యూ నాయకులు జాకీర్, ఏఐవైఎఫ్ నాయకులు చందు, మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ అంజూరు శ్రీనివాసులు, వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డిలు విద్యార్థులను పరామర్శించిన వారిలో ఉన్నారు.

మెరుగైన వైద్యం అందించండి: ఎమ్మెల్యే

విషాహారం తిని అస్వస్థకు గురైన హాస్టల్ విద్యార్థులకు మెరుగైన ఆహారం అందించాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి వైద్యులను ఆదేశించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ మణితో వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. వైద్యం విషయంలో ఎలాంటి లోటు పాట్లు ఉండకూడదని స్పష్టం చేశారు. విద్యార్థులను పరామర్శించిన వారిలో శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాష్ రెడ్డి, టీడీపీ నేతలు విజయ్ కుమార్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీకి ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి - యర్రావారిపాలెం: యర్రావారిపాలెం మండల కేంద్రంలో ఉన్న ఆదర్శ పాఠశాల నుంచి ఉదయశ్రీ, రోషణ, జ్ఞానేశ్వర్ అనే ముగ్గురు విద్యార్థులు ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ ఆర్.బి సరళ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ప్రిన్సిపల్, స్కూల్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు అభినందించారు.

మా బడి మాకే కావాలి

ప్రజాశక్తి - తొట్టంబేడు : మండలంలోని పాఠశాలను వేరొక పాఠశాలలో విలీనం చేయడంతో మా బడి మాకే కావాలంటూ విద్యార్థులు వారి తల్లిదండ్రులు నిరసన వ్యక్తం చేస్తున్న సంఘటనలు మంగళవారం మండలంలో చోటు చేసుకున్నాయి. వివరాల్లోకి వెళితే చిన్న సింగమల గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను గురుకుల పాలెం పాఠశాలలో, అలాగే శివనాథపురం ప్రాథమిక పాఠశాలను రామచంద్రాపురం ప్రాథమిక పాఠశాలలోకి మారుస్తున్నట్లు అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో మా బడి మాకు కావాలంటూ విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ మేమంతా రేక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలమని మా పిల్లలను సుమారు మూడు, నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉన్న పాఠశాలలకు పంపితే పాఠశాలలకు పోయి, వచ్చే మార్గంలో ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మా గ్రామంలో ఉండే పాఠశాలలోనే మా పిల్లలను చదువుకునేలాగా చర్యలు చేపట్టాలని కోరారు.

తిరుపతి జిల్లా సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళిక

విజయవాడ స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ విద్యాలయం ప్రొఫెసర్లతో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: రానున్న ఐదేళ్లలో తిరుపతి జిల్లాను దేశంలోనే నెంబర్ వన్ జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళుతున్నామని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలియజేశారు. తిరుపతి జిల్లా అభివృద్ధిపై విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ విద్యాలయం ప్రొఫెసర్లతో మంగళవారం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తుడా చేపడుతున్న ప్రాజెక్టులను, అభివృద్ధి పనులను తెలియజేశారు. భవిష్యత్తులో తిరుపతి జిల్లా వ్యాప్తంగా తుడా చేపట్టదలచిన ప్రాజెక్టులను వివరించారు. తుడాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లను కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిస్ట్రక్చర్ విద్యాలయం ఇన్చార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అయోన్, ఆర్కిస్ట్రక్చర్ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్, ప్రణాళిక విభాగాధిపతి డాక్టర్ ప్రశాంత్ వర్ధన్, అధికారులు పాల్గొన్నారు.

రాజకీయ లబ్ధి కోసమే జగన్ పరామర్శలు

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: రాజకీయ లబ్ధి కోసం జగన్మోహన్ రెడ్డి మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆరోపించారు. అల్లరి మూకల జేజేల కోసం తన కారు కింద పడి కార్యకర్త ప్రాణాలు పోతున్నా పక్కకు లాగి పడేసి సింగయ్య చావుకు జగన్మోహన్ రెడ్డి కారకుడైయ్యారని ఆయన తన కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో విమర్శించారు.జగన్మోహన్ రెడ్డి, ఆయన అనుచరుల నుంచి ప్రజలకు భద్రత అవసరమన్నారు. ప్రజలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం భద్రత కల్పిస్తుందన్నారు.

ఉనికి కోసమే కరుణాకర్ రెడ్డి విమర్శలు: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తాను కానీ, ఎన్డీఏ కూటమి నాయకులు కబ్జాలకు, దౌర్జన్యాలకు పాల్పడి ఉంటే మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి నిరూపించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సవాల్ విసిరారు. కేవలం తన ఉనికిని కాపాడుకునేందుకే కరుణాకర్ రెడ్డి టిటిడిపైనా, ఎన్డీఏ కూటమిపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిపాలన భవనం పెండింగ్ పనుల పూర్తికి చాణిక్య లాడ్జీ స్థలాన్ని అమ్మాలని ఎవరికీ లేదన్నారు. అయితే ప్రభుత్వ నిర్ణయంపై కమిటీ వేసి ఆ కమిటీ సూచన మేరకు నిర్ణయం తీసుకుంటామని చెబితే వైసిపి కార్పోరేటర్లే బల్లలు చరిచి మద్దతు ఇచ్చారన్నారు.

ఫుడ్ పాయిజన్ ఘటనపై ఎంపీ ఆగ్రహం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: శ్రీకాళహస్తి, ప్రభుత్వ బాలుర బీసీ హాస్టల్‌లో కలుషిత ఆహారం తిని పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దిల గురుమూర్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే డిల్లీలో ఉన్న ఎంపీ గురుమూర్తి చరవాణి ద్వారా స్థానిక ప్రజా ప్రతినిధులతో మాట్లాడారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వాకబు చేశారు. అనంతరం జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారితో మాట్లాడిన ఎంపీ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రాణ యోగ ఆశ్రమంలో కంచి కామకోటి పీఠాధిపతి

ప్రజాశక్తి - రామచంద్రపురం : శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శంకరాచార్య శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ స్వామిఎ, శ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతీ స్వామివారి విజయ యాత్ర మంగళవారం మండలంలోని కుప్పం బాదురు సమీపంలో ఉన్న ప్రాణ యోగ ఆశ్రమానికి చేరుకుంది. ఈ సందర్భంగా ప్రాణ యోగ ఆశ్రమ పీఠాధిపతి కైలాస్ గురూజీ పీఠాధిపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పీఠాధిపతి ఇక్కడ ఆరు రోజులు పాటు ఉంటారని ప్రాణ యోగ ఆశ్రమ వ్యవస్థాపకులు కైలాష్ గురూజీ తెలిపారు.

స్విమ్స్ యాజమాన్యం, కార్మికుల చర్చలు విఫలం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: స్విమ్స్ కార్మిక సమస్యలపై మంగళవారం కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ధర్నా అనంతరం డీసీఎల్ కార్యాలయంలో సిమ్స్ యాజమాన్యం, కార్మికులు, సిఐటియు నేతల మధ్య చర్చలు జరిగాయి. కార్మికులు కోరిన 9 డిమాండ్లు యాజమాన్యం అమలు చేయకుండా దాటావేయడంతో ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి అన్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి సిఐటియు జిల్లా అధ్యక్షులు జి బాలసుబ్రమణ్యం, స్విమ్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వేణుగోపాల్‌లు మాట్లాడుతూ యాజమాన్యం చాలా మొండిగా వ్యవహరిస్తుందని, చర్చలు ఈనెల 28వ తేదీకి మరల వాయిదా వేయడం జరిగిందని అప్పటికి కూడా సమస్య పరిష్కారం కాకపోతే కేసు కట్టి కోర్టు పంపుతామని లేబర్ కమిషనర్ తెలిపారు. సిమ్స్ యాజమాన్యం కార్మికుల పట్ల సానుకూలతతో వ్యవహరించి ఈ సమస్యను జఠిలం కాకుండా త్వరగా పరిష్కరించాలని కార్మికులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యం.. కార్మికులకు తప్పని వెతలు

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: స్విమ్స్ ఆసుపత్రి ఏర్పాటయినప్పటి నుంచి దాదాపు 3 దశాబ్దాలుగా స్విమ్స్‌లో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించడం లేదు. డైరెక్టర్లు మారుతున్నారు.. డాక్టర్లు మారుతున్నారు. కార్మికులు సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. వారి జీవితాలు మాత్రం మారడం లేదు. పెరుగుతున్న ధరలతో తరుగుతున్న ఆదాయాలతో చాలీచాలని జీతాలతో కుటుంబాలను పోషించలేకున్నారు. ఇంటి అద్దెలు, కరెంటు బిల్లులు, పిల్లలు ఫీజులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీరితో పాటు ఇతర విభాగాల్లో పని చేసే కార్మికులకు జతాలు పెరుగుతాయి. కానీ కాంట్రాక్టు కార్మికులకు పెరగవు. ఇదెక్కడి న్యాయం..? అధికారుల నిర్లక్ష్యం కారణంగా పోస్టు మార్పు పేరుతో కార్మికులను ఇబ్బందిలకు గురి చేయడం దారుణం.

స్విమ్స్ ఆసుపత్రి రాష్ట్రంలోనే నెంబర్‌వన్ ఆసుపత్రి అని పేరు. అక్కడ రోగులకు నిత్యం సేవలందించే కార్మికులకు మాత్రం నిత్యం వెతలే. ఆసుపత్రిలో 650 మంది శానీటరీ వర్కర్స్, అదనంగా మరో 250 మంది రిలీవ్ వర్కర్స్‌గా పని చేస్తున్నారు. గతంలో గ్రేడ్ -3లో సెక్యూరిటీ, శానీటరీ, వార్డు బాయ్స్‌లు ఉండేవారు. టిటిడి ఆప్కస్ ద్వారా అవుట్ సోర్సింగ్ కార్మికులందర్నీ ఒక గొడుగు కిందికి తెచ్చి, టిటిడియే స్వయంగా కాంట్రాక్టు నిర్వహిస్తోంది. స్విమ్స్ కాంట్రాక్టు కార్మికులను టిటిడిలో విలీనం చేసుకున్నప్పుడు శ్రీలక్ష్మీ శ్రీనివాస మెన్ పవర్ కార్పొరేషన్‌లో చేర్చుకున్నారు. అప్పటి వరకు వార్డు బాయ్స్‌గా ఉన్న వారిని కూడా శానిటేషన్ కింద చేర్చుతూ సెక్యూరిటీని మాత్రం ప్రత్యేకంగా వేరు చేశారు. మరి కొంత మందిని రాస్ కింద పని చేయిస్తున్నారు. విలీన సమయంలో శానిటేషన్ అనే పేరును అధికారులు రాసి టిటిడికి పంపారు. వాస్తవానికి అప్పుడు స్విమ్స్‌లో ప్రత్యేకం శానిటేషన్ విభాగమే లేదు. కానీ వీరికి అది ఎలా వర్తిస్తుందో అన్న కనీస జ్ఞానం కూడా లేకుండా వ్యవహరించారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా గత మూడు సంవత్సరాలుగా కేవలం రూ.13,500 వేతనాలతో ఉద్యోగులు జీవితాలు గడపాల్సి వస్తోంది. అధికారులు వార్డు బాయ్స్‌ను శానిటేషన్‌లో చేర్చడం వల్ల వారికి ఎలాంటి వేతన పెంపు వర్తించదు. అదే వీరితో పాటే పని చేసే సెక్యూరిటీకి ప్రస్తుతం నెలకు రూ.22 వేలు వేతనం వస్తుంది. చేసేది వార్డు బాయ్ పని, రికార్డులో మాత్రం శానీటేషన్ వర్కర్ అని ఉండడంతో వీరికి వేతన పెంపు జరగడం లేదు. అధికారులు చేసిన తప్పుకు కార్మికులు బలి అయ్యారు. అధికారులు చేసిన తప్పులు వారే సరిదిద్ది కార్మికులకు న్యాయం చేయాలని అనేక సార్లు కోరినా స్పందన లేదు. గత రెండు సంవత్సరాలుగా అనేక వినతులు ఇచ్చి, ధర్నాలు చేసినా, కర పత్రాలు వేసినా, ఆఖరికి టిటిడి పరిపాలన భవనం వద్ద ధర్నా చేసినా చెవిడివాని ముందు శంఖం ఊదినట్లు ఉంటోంది. కాంట్రాక్టు కార్మికుల పట్ల కొంత మంది అధికారులు రాజకీయ నాయకులు అండదండలతో విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారని, కార్మికులు తమ సమస్యలను చెప్పినందుకు గతంలో 60 మందిని ఎలాంటి ముందస్తు హెచ్చరిక లేకుండానే విధుల నుంచి తొలగించారు. టిటిడి, శ్రీలక్ష్మీ శ్రీనివాస మెన్‌పవర్ కార్పొరేషన్ నిబంధనలను ఉల్లంఘించి నోటీసులు ఇవ్వడం, ఇఎస్ఐ సిక్ ఉన్నా అపరేషన్లు చేయించుకుని ఉన్నా, తొలగించిన సందర్భాలు అనేకం. ఈ విషయన్ని లేబర్ కోర్టుకు వెళ్లితే పొరబాటు జరిగిందని సమాదానాలు ఇవ్వడం పరిపాటే.

కార్మికులు సమ్మె బాట....!

గత రెండు సంవత్సరాలుగా సమస్యలతో విసిగి వేశారిన కార్మికులు సమస్యల పరిష్కారం కోసం తప్పని పరిస్థితుల్లో చట్టబద్ధంగా సమ్మె చేయాలని నిర్ణయించారు. పారిశ్రామిక వివాదల చట్టం 1947, రూల్ నెంబర్ 71 ప్రకారం సమ్మె నోటీసులు కార్మిక శాఖ అధికారులకు, రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు, స్విమ్స్ డైరెక్టర్‌కు, జిల్లా కలెక్టర్, ఎస్పికి ఈ నెల 4వ తేది నోటీజులు ఇచ్చారు. 14 రోజుల పాటు నల్లబ్యాడ్జీలతో విధులకు హజరయ్యారు. గత వారం డిసిఎల్ కార్మికులను చర్చలకు పిలిచి 24వ తేది వరకు సమయం అడగడంతో కార్మికులు వేసి చూశారు. అయినా ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు లేవు. విధిలేని పరిస్థితుల్లో 25వ తేది నుంచి స్విమ్స్ కార్మికులు సమ్మె బాట పట్టేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, తాము చేసిన పొరబాటును సరిదిద్ది, కార్మికులకు న్యాయం చేయాలని పలు కార్మిక సంఘాలు, ప్రజాస్వామ్యవాదులు కోరుతున్నారు.

▪ పరిష్కరించకపోతే సమ్మె తప్పదు

రెండు సంవత్సరాలుగా అధికారులు తాము చేసిన పొరబాటను సరిదిద్దుకోవాలని వేడుకుంటూనే ఉన్నాం. అయినా అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. సమ్మె నోటీసు ఇచ్చిన తర్వాత లేబర్ అధికారులు స్పందించి 24వ తేది వరకు సమయం కోరారు. 24న సమస్య పరిస్కారం కాకపోతే. 25 నుంచి సమ్మె తప్పదు.

-కె.వేణుగోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్, స్విమ్స్ కాంట్రాక్టు వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్

తిరుపతిలో ఐటి, టూరిజం అభివృద్ధికి బ్రిటన్ తోడ్పాటు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తిరుపతి అభివృద్ధిపై ఎస్వీ యూనివర్శిటీ, ఐఐటి నిపుణులతో హైదరాబాద్, బ్రిటిష్ ఎంబసీ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ మంగళవారం చర్చించారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో సంభావ్య సహకారాలు, ఐటి శ్రామిక శక్తికి నైపుణ్యాభివృద్ధి, పెట్టుబడులకు అవకాశాలను సృష్టించడంపై ఓ ప్రైవేట్ హోటల్ లో చర్చలు జరిగాయి. ఈ చర్చలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కార్పోరేషన్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య పాల్గొన్నారు. చెన్నై, బెంగళూరుకు మధ్యలో టైర్ -2 పిలిగ్రిమ్ టూరిజం సిటీగా, విద్యాసంస్థలకు పుట్టినిల్లుగా తిరుపతి అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే గారెత్ విన్ ఓవెన్‌కు వివరించారు. టూరిజం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ ఏర్పాటులో తిరుపతికి ప్రాధాన్యత ఇవ్వాలని ఓవెన్ ను ఆయన కోరారు. తిరుపతిలో ఐటి పార్క్ ఏర్పాటుకు రాష్ట్ర ఐటి శాఖ మంత్రి లోకేష్ కృతనిశ్చయంతో ఉన్నారని ఓవెన్ దృష్టికి తీసుకెళ్ళారు. కాగా గారెత్ విన్ ఓవెన్ మాట్లాడుతూ భారతీయ సంస్థలు, పరిశ్రమలతో బలమైన భాగస్వామ్యాలను నిర్మించడానికి ఇంగ్లాండ్ కట్టుబడి ఉందన్నారు. ఉమ్మడి పరిశోధన, విద్యా మార్పిడి, వాణిజ్య వెంచర్లకు స్పష్టమైన మార్గాలను అన్వేషించడం తమ ప్రథమ లక్ష్యమన్నారు. తిరుపతి అభివృద్ధికి తమ దేశ కంపెనీలు తప్పకుండా సహకారాన్ని అందిస్తామని ఆయన చెప్పారు.



బ్రిటిష్ ఎంబసీ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్‌తో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ మౌర్య

బ్రిటిష్ హై కమిషనర్‌ను కలిసిన చాంబర్ ఆఫ్ కామర్స్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్, తిరుపతి డిస్ట్రిక్ట్ చాంబర్ ఆఫ్ కామర్స్ వారి ఆధ్వర్యంలో బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ (వాణిజ్య విభాగము) చెందిన గారెత్ విన్ ఓవెన్ మంగళవారం కలిశారు. ఆయనను కలిసిన వారిలో రాయలసీమ జోన్ చైర్మన్, జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కె.వి చౌదరి, ముండ్లూరు సూర్య, హోటల్ సింధూరి పార్క్ డైరెక్టర్ శ్రీధర్ బాబు, శశిధర్ బాబు మరియు సిఐఐ రాష్ట్ర మాజీ అధ్యక్షులు విజయ్ గళ్ళలు ఉన్నారు.

వెటర్నరీ వర్సిటీలో గాడి తప్పిన పాలన

పలు వివాదాలకు కేంద్రంగా పశువైద్య వర్సిటీ

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయంలో గత 6 సంవత్సరాల కాలం నుండి పూర్తి స్థాయిలో అభివృద్ధి వెనుకబడి పోయింది. రాష్ట్ర స్థాయిలో కేబినెట్ ర్యాంకు కలిగిన శ్రీ వేంకటేశ్వర పశు వైద్య విశ్వవిద్యాలయం గత పాలకుల పుణ్యమా అని వర్సిటీలో అభివృద్ధి పూర్తిగా కుంటుబడింది. గత 13 సంవత్సరాలుగా ఇతర వైద్య విద్యార్థులకు తమతో పాటు సమానంగా ఉన్నటువంటి స్టైఫండ్ వారికి పెరిగినా మాకు పెరగలేదని పశువైద్య విద్యార్థుల ఆవేదన వ్యక్తం చేశారు. పశు వైద్య విద్యార్థులకు కూడా స్టైఫండ్ పెంచాలని గతంలో 32 రోజులు పశువైద్య విద్యార్థులు వర్సిటీ ప్రధాన గేటు ఎదురుగా తమ నిరసనలు తెలియజేశారు. వర్సిటీ ఉన్నతాధికారులు హాస్టల్, మెస్ బంద్ చేస్తామని ఒత్తిడి తెచ్చినప్పటికీ ఉద్యమాన్ని కొనసాగించారు. ఉద్యమంలో ప్రధాన గేట్లకు మూసివేసి ఉన్నతాధికారులను, అధికారులను, సిబ్బంది లోపలికి రానీకుండా ధర్నా నిర్వహించడంతో డీసీప్ రిమిమహేంద్రా చొరవతో విద్యార్థులకు శాంతియుతంగా ధర్నా చేసేందుకు ఉన్నతాధికారులు దిగివచ్చారు. వర్సిటీ ఇన్చార్జి వీసి పాలనలో బోధన, పరిశోధన రంగాలే కాక, పరిపాలన లో కూడా పూర్తిగా గాడి తప్పిందని వివిధ విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. అధ్యాపకుల సకాలంలో తరగతి హాజరు కాలేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఒక వర్గం పెత్తనం చెలాయిస్తూ మరొక వర్గాన్ని అణగదొక్కే ప్రయత్నంలో భాగంగా విద్యార్థులను ఫెయిల్ చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా వర్సిటీలో పరీక్షల విభాగంలో కూడా పూర్తి అవినీతి అక్రమాలకు కేంద్రమైందని విద్యార్థి సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. సాధారణంగా విశ్వవిద్యాలయాలలో ఎస్సీ, ఎస్టీ సంఘాలు బీసీ పరిరక్షణ సంఘం, మహిళలకు ప్రత్యేకమైన హక్కుల పరిరక్షణ సంఘం వంటివి ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. అయితే తిరుపతిలోని ఎస్వీయూ, వెటర్నరీ, పద్మావతి, అగ్రికల్చర్ కాలేజీ, వేద విశ్వవిద్యాలయం, సంస్కృత విశ్వవిద్యాలయంలో ఎక్కడ కూడా ఇటువంటి ప్రత్యేకమైన వెనుకబడిన వర్గాలకు చెందిన రక్షణ సంఘాలు లేకపోవడం దారుణమని వివిధ విద్యార్థి సంఘాల నేతలు మండిపడుతున్నారు. ఇటీవల కాలంలో ఎస్వీయూలో, వ్యవసాయ కళాశాలలో, మహిళా వర్సిటీలో, ప్రస్తుతం పశువైద్య విశ్వవిద్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన ఆచార్యులపై దాడులు జరగడం దారుణమన్నారు. తప్పు ఎటువైపు ఉన్న అధ్యాపక వృత్తిని గౌరవించి సదరు అధ్యాపకులకు కూడా సమానమైన రక్షణ కల్పించవలసిన బాధ్యత వర్సిటీ అధికారులకు ఎంతైనా ఉంది. ముఖ్యంగా కూటమి ప్రభుత్వంలో సంస్కరణలు తెస్తామని, వర్సిటీలను పునరుద్ధరిస్తామని, పరిశోధనలు పెంపొందిస్తామని చెబుతున్న మాటలు సభలకు మాత్రమే పరిమితమవుతున్నాయి. ఆచరణలో ఇది శూన్యంగా ఉన్నాయని రాష్ట్ర బీసీ సంఘం అధ్యక్షులు నారాయణ గౌడ్ ఆక్షేపించారు. వర్సిటీలో పనిచేసే బోధనా సిబ్బంది పరిస్థితి ఇలాగ ఉంటే బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థులు ఎస్సీ, ఎస్టీ, మహిళా విద్యార్థులకు ఏమాత్రం రక్షణ ఉంటుందని ప్రశ్నించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అన్ని విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో మహిళలకు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ప్రత్యేకమైన రక్షణ సెల్లు ఏర్పాటు చేసి సమర్థవంతమైన వ్యక్తిని నియమించి ఆయా కళాశాలల్లో, విశ్వవిద్యాలయాలలోని విద్యార్థులు, పరిశోధకులు, ఆచార్యులు, బోధనేతర సిబ్బంది సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యార్థి సంఘాలతో పెద్ద ఎత్తున ఉద్యమం చేపేందుకు వెనుకాడబోమని హెచ్చరించారు.

క్రైం న్యూస్

పాత కక్షల నేపథ్యంలో హత్య

హతుడు ప్రవీణ్

ప్రజాశక్తి - చిల్లకూరు : మండల కేంద్రమైన చిల్లకూరు గ్రామం, వడ్డీ పాలెం ప్రాంతంలో అదే గ్రామానికి చెందిన బొద్దుపాలెం నివాసి బండారు మణి, అచ్చి ప్రవీణ్ (27) అనే యువకుడిని కత్తితో గొంతు కోసి హత్య చేశాడు. ఆపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. వారిద్దరి మధ్య పాత కక్షలున్నాయి. మంగళవారం ఉదయం ఇద్దరికీ గొడవ జరిగింది. ఆ గొడవ హత్యకు దారితీసిందని తెలిపారు. చిల్లకూరు ఎస్ఐ సురేష్ బాబు బండారు మణిని అరెస్టు చేసి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆర్ఆర్ సెంటర్లో చోరీ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ట్రిబుల్ ఆర్ సెంటర్లో సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగులగొట్టి అందులో ఉన్న వస్తువులను చోరీ చేసినట్లు కమిషనర్ మౌర్యకు ఫిర్యాదు చేశారు. ట్రిబుల్ ఆర్ సెంటర్ లో ఉండే వస్తువులతో పాటు మెప్మాకు సంబంధించిన పుస్తకాలు అందులో ఉండడంతో ఈ చోరీ విషయం కమిషనర్ దృష్టి తీసుకువచ్చి, పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సైబర్ వలకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి బలి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: సైబర్ నేరగాళ్ళ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని బురిడీ కొట్టించి, రెండు లక్షల 18 వేల రూపాయల అతని అకౌంటు నుంచి కాజేసిన ఘటన తిరుపతిలో వెలుగు చూసింది. పోలీసుల కథనం మేరకు తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంకే నాయుడు కాలనీలో వర్క్ ఫ్రం హోం విధానంలో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి విధులు నిర్వహిస్తున్నాడు. పార్ట్ టైం జాబ్ కోసం లింకులు షేర్ చేసి రేటింగ్ ఇస్తే అమౌంట్ ఇస్తాం అంటూ గుర్తు తెలియని వ్యక్తి నుండి వాట్సప్ మెసేజ్‌లు వచ్చాయి. బాధితుడు సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మూడు అకౌంట్లకు 2,18,000 ట్రాన్స్‌ఫర్ చేశాడు. మరో రెండు లక్షలు పంపాలంటూ డిమాండ్ చేయడంతో మోసపోయానని తెలుసుకున్న బాధితుడు తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జీతాలు సకాలంలో చెల్లించాలి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించాలని ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ తిరుపతి జిల్లా కార్యదర్శి పుట్టా మహేంద్ర డిమాండ్ చేశారు. మంగళవారం గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రధాన గేటు వద్ద ఏఐటీయుసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జీ.ఓ ప్రకారం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ సిబ్బందికి పిఎఫ్, ఈ.ఎస్.ఐ లు ఇవ్వాలని, క్రమం తప్పకుండా జీతాలను చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి జి.శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పని భారంపై స్పష్టత ఇవ్వాలి

ప్రజాశక్తి -ఏర్పేడు : ఏర్పేడు మండలంలో విధులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లకి రేషనలైజేషన్ ద్వారా అధిక పనిభారం, ప్రమోషన్ ఛానల్, బదిలీలపై స్పష్టత ఇవ్వాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి డా. జి.సౌభాగ్య లక్ష్మికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుదాం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు మండల పరిధిలోని పోలిచెర్ల, రాజుపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని గూడూరు వ్యవసాయ శాఖ అధికారులు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూడూరు వ్యవసాయ సహాయ సంచాలకులు బి. గోపి నాయక్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా, మారుతున్న టెక్నాలజీని రైతులకు చేరవేసే విస్తరణ కార్యక్రమమే ఈ పొలం పిలుస్తుందన్నారు. గూడూరు మండల వ్యవసాయ శాఖ అధికారి ది.రమేష్ పచ్చి రొట్ట, పి.ఎం.డి.ఎస్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. ఉద్యాన అధికారిణి యన్.సునీత ఉద్యాన శాఖలో అమలవుతున్న వివిధ పథకాలను రైతులకు వివరించారు.

విద్యార్థులకు ఆటో సౌకర్యం

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని, కంపాలెం, ఎన్టీ కాలనీ పాఠశాలను ప్రైమరీ పాఠశాలగా అప్ గ్రేడ్ చేశారు. నీర్పాకోట, కంపాలెం గ్రామ పంచాయతీలలోని మూడు పాఠశాలలు ప్రైమరీ పాఠశాలల్లో విలీనం చేయడం జరిగింది. విలీనమైన పాఠశాలలోని విద్యార్థులను మంగళవారం ఎన్టీ కాలనీలోని ప్రైమరీ పాఠశాలకు ఎంఈఓ-2 మునిసుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు వారి సొంత నిధులతో ఆటోల్లో పాఠశాలకు తీసుకొచ్చారు. ప్రభుత్వం నిధులు ఇచ్చేవరకు ఉపాధ్యాయులు వారి సొంత నిధులతో విద్యార్థులను ఆటోలకు బాడుగ చెల్లించి తీసుకు వస్తారని ఎంఈఓ తెలిపారు.

షాలెరాజాను తూలనాడటం ఆపండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : పాస్టర్ షాలెంరాజాను తూలనాడటం ఆపాలని శ్రీకాళహస్తి పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పాస్టర్ షాలెంరాజు మహిళల అలంకారంపై చేసిన వ్యాఖ్యలను కొందరు వక్రీకరిస్తూ సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారని, వాటికి అడ్డుకట్ట వేయాలని కోరారు. స్థానిక శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో శ్రీకాళహస్తి పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. దేశంలోని క్రైస్తవులపై మతపరమైన దాడులు జరుగుతుంటే పాలకులు నిర్లిప్తత వహించడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 30వ తేదీ లోగా షాలెంరాజుపై దూషణలు ఆపకుంటే క్రైస్తవులంతా దళ వారి నిరసనలకు దిగుతారని హెచ్చరించారు.

కాపులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలి

ప్రజాశక్తి -పుత్తూరు టౌన్ : కాపులకు గతంలో అమలు చేసిన విధంగా 5 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని సీఎం, డిప్యూటీ సీఎంలకు కాపు సంఘం నాయకులు లేఖ రాశారు. ఈ విషయమై కాపు సంఘం అధ్యక్షుడు పసుపులేటి శివయ్య, బలిజ సంఘం సభ్యుడు గోపి రాయల్ పుత్తూరు తాహశీల్దార్‌కి వినతి పత్రం అందించారు. కాపులకు 5 శాతం రిజర్వేషన్ కల్పించకపోతే ఆగస్టులో రాష్ట్ర స్థాయి కాపుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు కాపు సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా తిరుమల నగర్ ముత్యాలమ్మ జాతర

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మంగళం పరిధి తిరుమల నగర్ గ్రామదేవతయైన, తిరుమల నగర్ ముత్యాలమ్మ జాతర మంగళవారం కన్నుల పండుగగా ప్రారంభమైంది. జాతర సందర్భంగా అమ్మవారికి కాలనీవాసులు అంబల్లి పోసి పొంగళ్ళు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం ముత్యాలమ్మను పుట్టగొడుగా ... ఉత్సవం జరగనుంది. తిరుపతి రూరల్ మండలం టిడిపి నాయకులు దర్శించుకొన్నారు. టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు గోవిందరాజులు తెలిపారు.

కందారపు మురళికి చైనా అధ్యక్షుడు జిన్ పింగ్ నాలుగవ వాల్యూం పుస్తకం


కందారపు మురళికి పుస్తకాన్ని అందజేస్తున్న అంజయ్య

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: నేపాల్ దేశం పర్యటనలో భాగంగా ఆ దేశ "ఆల్ నేపాల్ ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్" ప్రధాన కార్యదర్శి ... కార్యాలయంలో జరిగిన సమావేశానికి హాజరైన ... అంజయ్య తనకు వారందించిన నాలుగవ వాల్యూం పుస్తకాన్ని మంగళవారం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళికి బహుకరించారు. ఈ పుస్తకాన్ని కందారపు మురళి అధ్యయనం చేసి కార్మికులకు, పేదవారి జీవితంలో మార్పు కోసం ఉపయోగపడేవి తెలుపని అంజయ్య పేర్కొన్నారు.

మంత్రిని కలిసిన తుడా చైర్మన్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్:తుడా అభివృద్ధికి ప్రత్యేక నిధులను మంజూరు చేసి సహకరించాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణను తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కోరారు. విజయవాడలో మంత్రి పొంగూరు నారాయణను కలిసిన తుడా చైర్మన్ ఆయనను ఘనంగా సత్కరించారు. తుడాను గాడిలో పెట్టడానికి సహకారం అందిస్తామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు.

పాఠశాలల తనిఖీ

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని పలు పలు పాఠశాలలను మంగళవారం విద్యాశాఖాధికారి-1 శైలజ ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఎస్టీటీ గిరిజన కాలనీ, రెండోరు పాఠశాలలను తనిఖీ చేశారు. ప్రతిరోజు పిల్లలను పాఠశాలకు పంపాలని, బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని, 5 సంవత్సరాలు పూర్తయిన వారిని 1వ తరగతిలో చేర్పాలని తల్లిదండ్రులకు సూచించారు.

బడికి బీగం విలీనం వద్దు.. ఎ.పార్లపల్లి గ్రామస్తుల ధర్నా

ప్రజాశక్తి - బుచ్చినాయుడు కండ్రిగ: మా బడి మా ఊళ్లోనే ఉండాలి, మా బడి పిల్లలు మా ఊళ్లోనే చదువుకోవాలి.. మా పిల్లల భద్రత మాకు ముఖ్యం విలీనం వద్దని చెప్పి తీర్మానం చేసినా పట్టించుకోరే అంటూ ఎ.పార్లపల్లి గ్రామస్తులు బడికి బీగం వేసి మూడు వారాల నుండి ధర్నా చేస్తున్నారు. వారు మాట్లాడుతూ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. పాఠశాలలోని 3,4,5 తరగతుల పిల్లలను పిపి కండ్రిగ పాఠశాలలో విలీనం చేయాలని తీర్మానం చేయాలని కోరారని, అయితే మా పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ గానీ, మిగిలిన సభ్యులు గానీ తీర్మానాన్ని అంగీకరించలేదని గుర్తు చేశారు. తమ పాఠశాలలో చదివే పిల్లలు ఎటువంటి పరిస్థితుల్లోనూ మూడు కిలోమీటర్ల రోడ్డు మార్గాన బయట పాఠశాలకు పంపించలేమని, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను అధికారుల దృష్టిలో పెట్టుకుని, తమ గ్రామంలో పాఠశాలను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

పాఠశాలల విలీనం ఆపాలి : సిపిఎం

ఆర్డీఓకు వినతి పత్రం

ప్రజాశక్తి - పుత్తూరుటౌన్ : పుత్తూరు మండలంలో కొన్ని పాఠశాలలను విలీనం చేయకూడదని తిరుపతి జిల్లా ఆర్డీవో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లల తల్లిదండ్రులతో తిరుపతి జిల్లా ఆర్డీవో మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ పుత్తూరు మండలంలోని ఎగువరాయలు, గొట్టుచెట్టుపల్లె, చంద్రయ్య నాయుడు కండ్రిగ స్కూళ్లను విలీనం చేయడం దారుణమన్నారు. దూరంగా ఉండే పాఠశాలలకు పిల్లలు వెళ్లే రక్షణ కరువవుతుందని, దీంతో వారు పాఠశాలలకు దూరమవుతారని తెలిపారు.

జాతీయ లోక్అదాలత్‌ను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - పుత్తూరుటౌన్: జూన్ 5 న జరిగే జాతీయ లోక్అదాలత్ జయప్రదం చేయాలని పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి రామచంద్ర కోరారు. మంగళవారం పుత్తూరు కోర్టు ఆవరణలో పోలీస్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాజీకి లోబడిన కేసులను అధిక సంఖ్యలో పరిష్కరించాలని సూచించారు.

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు రెండవ పట్టణంలోని కోర్టులో 7 వ అదనపు జిల్లా జడ్జి కె.వెంకట నాగ పవన్ అధ్యక్షతన జులై 5న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంపై మంగళవారం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాగ పవన్ మాట్లాడుతూ జులై 5న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయాలని కోరారు.

ఎంఎస్ అగర్వాల్ పరిశ్రమలో జరిగే ప్రమాదాలపై చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి - పెళ్లకూరు: ఎమ్మెస్ అగర్వాల్ పరిశ్రమలో గత కొన్ని నెలలుగా జరుగుతున్న ప్రమాదాలపై విచారణ జరపాలని, పెళ్లకూరు మండల మండల రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ ఎమ్మార్వోకు సిఐటియు నాయకులు మంగళవారం వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ ఆ పరిశ్రమలో ప్రమాదాల బారినపడి ఎందరో ప్రాణాలు కోల్పోయారని యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు మునిరాజా, మండల నాయకులు శివకవి ముకుంద, ముత్యాలయ్య ,అబ్బులు ,సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మామిడి రైతులకు న్యాయం చేస్తాం

ప్రజాశక్తి - రామచంద్రపురం(పాకాల): తోతాపురి మామిడి రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, ఉద్యానవన, సిరికల్చర్ డైరెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం సాయంత్రం దామలచెరువు వద్ద గ ల పలు రాంపులను ఆయన పరిశీలించారు. ర్యాంపుదారులు చెల్లిస్తున్న ధరలపై ఆరా తీశారు. రైతులకు టోకెన్లు ఇచ్చి, వారు ముందుగా వచ్చి నిర్దేశించాల్సిన అవసరం ఉండదన్నారు. ప్రతి రాంపు వద్ద విఆర్వోలను, పోలీస్ కానిస్టేబుల్‌ను తప్పనిసరిగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వివిధ మామిడి గుజ్జు పరిశ్రమలను తనిఖీ చేశారు.

ప్రజాశక్తి - రేణిగుంట: రైతులకు నష్టం వాటిల్లకుండా మామిడి కొనుగోలు చేయాలని రాష్ట్ర ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ సంచాలకులు డా. కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం రేణిగుంట సమీపంలోని శ్రీ వర్ష జ్యూస్ ప్రాసెసింగ్ యూనిట్ ను జిల్లా ఉద్యాన వన అధికారులతో కలసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన మాట్లాడుతూ ఈ యేడాది మామూలుకన్నా మామిడి దిగుబడి లక్ష టన్నులు అధికంగా వచ్చిందన్నారు. చివరి లోడ్ వరకు కొనేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి దశరథ రామిరెడ్డి, రైతులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అక్కరపాకులో పొలం పిలుస్తోంది..

ప్రజాశక్తి -చౌరవారిపత్రం : అక్కరపాక (పోలిరెడ్డిపాలెం) సూర్య అగ్రహారం గ్రామలో మండల వ్యవసాయ శాఖ అధికారి కిరణ్మయి ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిఎండిఎస్ కిట్స్, 12 రకాల విత్తనాలు రాయితీ పై పంపిణీ చేస్తున్నట్లు, నేలబల్లి రైతులకు ఉన్నాయని తెలిపారు.

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని తిన్నెలపూడిలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల వ్యవసాయాధికారి సుచేంద్ర ప్రసాద్, వీపి ఎ, ఎటిఎం మోడల్ స్థానికులకు అవగాహన కల్పించారు. పశువుల పేడతో 100 కేజీల ఘన జీవామృతం తయారు చేశారు. దీనికి కావలసిన పదార్థాలు శనగపిండి 1కేజీ, బెల్లం 1కేజీ, పేడ 100 కేజీలు, ఆవు మూత్రం తగినంత వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ మేకర్ శ్రీనివాసులు ఎటిఎం ఫణి, ఏపి వ్యవసాయ శివమోహన్ లీల్ ఫార్మర్స్ పాల్గొన్నారు.

నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ హేమగిరికుమారి

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతి, శ్రీ పద్మావతి ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ పి.హేమగిరికుమారి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరి సహకారంతో కళాశాల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

మహిళా సర్పంచులకు శిక్షణ

ప్రజాశక్తి - తొట్టంబేడు: మండల కేంద్రంలోని స్థానిక ఎం.పీ.డీ.వో కార్యాలయ ఆవరణలో మంగళవారం శ్రీకాళహస్తి మండలం, తొట్టంబేడు మండలం మహిళా సర్పంచులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తొట్టంబేడు మండలం ఎం.పీ.డీ.వో సురేంద్రనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా ఎన్నికైన మహిళ ప్రజా ప్రతినిధుల పాత్ర అనే అంశంపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.

వర్క్‌షాప్ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ ప్రొఫెసర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ట్యాలి ప్రైమ్ అనే అంశంపై ఒకరోజు వర్క్‌షాపును రేపు బుధవారం సావేరి సెమినార్ హాల్‌లో నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను వీసి ఆచార్య ఉమ, రిజిస్ట్రార్ ఆచార్య రజని తదితరులు వీసి చాంబర్‌లో మంగళవారం ఆవిష్కరించారు.

వ్యవసాయ డిప్లొమా ప్రవేశాలకు 30వరకు గడువు

ప్రజాశక్తి - క్యాంపస్ : ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలో 2025-26 విద్యాసంవత్సరానికి అగ్రికల్చర్ పాలిటెక్నిక్‌లో ప్రవేశాలు పొందేందుకు దరఖాస్తు గడువు ఈనెల 30 వరకు పొడిగించినట్లు స్థానిక కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుమతి తెలిపారు. విద్యార్థులు విశ్వవిద్యాలయం వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఎస్వీయూలో జాబ్ మేళా

ప్రజాశక్తి - క్యాంపస్ : యస్వీయు స్టూడెంట్స్ వెల్ఫేర్, కల్చరల్ అఫైర్స్ విభాగం ఆధ్వర్యంలో జూలై 6న ఎంఆర్ఎఫ్ సంస్థ నిర్వహించనున్న ఉద్యోగ మేళా బ్రోచర్‌ను విశ్వవిద్యాలయ ఇంచార్జి వీసి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, డైరెక్టర్ ఆచార్య బివి మురళీధర్, ఓఎస్డీ ఆచార్య కిరణ్ కాంత్ చౌదరి ఆవిష్కరించారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ : పుత్తూరు శ్రీ విద్యా డిగ్రీ కళాశాలలో మాదక ద్రవ్యాలపై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, ఆధ్వర్యంలో అవగాహన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎక్సైజ్ సిఐ కె.సుభాషిని పాల్గొని మాట్లాడుతూ గంజాయి లేదా డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే చెడు పరిణామాలను విద్యార్థులకు వివరించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి మోహన్ మాట్లాడుతూ డ్రగ్స్‌కు అలవాటు పడితే జీవితాలు పాడవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్సై అంజాద్ బాషా, సిబ్బంది, కళాశాల చైర్మన్ డాక్టర్ ఉమామహేశ్వర్, ప్రిన్సిపాల్ మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

మహారాష్ట్రలోని పదవ అదనపు జిల్లా జడ్జివారికోర్టు: తిరుపతి
GWOP No: 158/2025
1. కె.రేఖా మరియు ఇతరులు ...Petitioners
Nill ...Respondents

పబ్లిక్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పిటిషనరు కే. రేఖ W/o.Late రాజశేఖర్ రెడ్డి అను వారు పదవ అదనపు జిల్లా జడ్జి వారికోర్టు:: తిరుపతి నందు GWOP No: 158/2025 అను దావాను దాఖలు చేసి ఉన్నారు. దావాలోని షెడ్యూల్ దాఖలా ఆస్తి తన భర్త Late రాజశేఖర్ రెడ్డి గారి స్వయార్జితం. రేఖాగారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. తన భర్త 10.03.2021తేదీన పరమపదించారు. తన భర్తకు సంబంధించిన పై దావా షెడ్యూలు ఆస్తి విక్రయించి కుటుంబ ఖర్చులకు మరియు పిల్లల చదువులకు వినియోగించుటకు నిర్ణయించుకున్నాము. ఈ విషయమై గురించి ఏవైనాకి అను ఎవరైనా ఆక్షేపణలు ఉన్న యెడల 02.07.2025తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు నందు హాజరై ఆక్షేపణలు తెలుపుకోగలరు.

షెడ్యూలు

All the peace of land marked as Plot No. 208 admensuring 180.00 Sq. yards equivalent to 150.49 Sq. mts. Covering Sy.Nos. 144/2D, 154/2 for the purpose of forming "Sai Sathya" layout situated in Chittoor District Sree Balaji Registration District, Chandragiri Sub Registrar, Tirupati, Tirupati Rural Mandal, Peruru (V). This land belongs to Peruru Gram Panchayat, Bounded by:
East: 40' 0" Wide Road, West: Plot No. 127, North: Plot No. 207, South: Plot No. 209, The Measurements: East to West: 60' 0" North to South: 20' 0".

RAYAPANENI GAJENDRA, B.Com., B.L.,
D.No. 19-3-1/C4, 3rd Cross (Left) Postal Colony, Reniguta Road, Tirupati.
Cell: 9490276001
P.SUJATHA,
D.V.L. DILLIBABU
Advocates Tirupati

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) :: PAKALA
O.S.No.71 OF 2022

G. Gopi, S/o Late G. Krishnaiah, Gandhi Nagar, Pakala Post, Pakala Mandal, Tirupati District. Plaintiff
Vs.
Sony Thomas. Defendant

SUMMONS TO THE DEFENDANT

To
Sony Thomas, S/o P. T. Yohannan, D.No. 10-56, Sreenivas Nagar, Pakala Post and Mandal, Tirupati District erstwhile Chittoor District.
Please take the suit summons that the above matter is posted to 11.07.2025 for your appearance and you have to appear before the said court on that day, either by yourself or through your Advocate at about 10.30 a.m., or else you will be set exparte and the suit will be proceeded in your absence.
Date of hearing: 11.07.2025.
B.C.REDDEPPA NAIDU,
Advocate, Pakala,
Cell No.9490894793.

IN THE COURT OF THE 1ST ADDITIONAL DISTRICT JUDGE OF CHITTOOR.
I.A.No. 147 of 2024
I.A.No. 31 of 2014
O.S.No. 4 /2014

Between :--
1.Jagarlamudi Hemalatha
W/o Late Jagarlamudi Raghuram Naidu
2.Minor Jagarlamudi Harini,
D/o Late Jagarlamudi Raghuram Naidu represented by her mother and natural guardian Jagarlamudi Hemalatha.
Both the petitioners are residing at door no. 4/6/28/A, Reservoir colony Tirupathi Chittoor district. .....Petitioners/Plaintiffs
And :--
1.Jagarlamudi Anandha Naidu S/o Jagarlamudi Doraswamy naidu (died)
2.Jagarlamudi Kamalamma W/o Jagarlamudi Ananda naidu (died)
3.Jagarlamudi Bhanuprakash Naidu s/o Jagarlamudi Ananda Naidu
4.Jagarlamudi Lokanadha Naidu s/o Jagarlamudi Anandanaidu (died)
All the respondents are residing at door no. 4/6/28/A, Reservoir colony Tirupathi Chittoor district. ....Respondents/Defendants
NOTICE TO RESPONDENT NO.3
Take notice that You the Respondent no. 3 in I.A.No. 147 of 2024 in I.A.No. 31 of 2014 in O.S.No. 4/2014 that the above petition is posted for your appearance on 27-06-2025 at 10-30 A.M, you may appear either in person or by an Advocate before the above Honourable court otherwise the matter will be decided in your absence on the material available on record.
S.SANKARA NAIDU,Mcom, LLB;
Advocate, Naidu buildings,Chittoor.

IN THE COURT OF THE 1ST ADDITIONAL DISTRICT JUDGE OF CHITTOOR.
I.A.No. 148 of 2024
I.A.No. 37 of 2014
O.S.No. 4 /2014

Between :--
1.Jagarlamudi Hemalatha
W/o Late Jagarlamudi Raghuram Naidu
2.Minor Jagarlamudi Harini,
D/o Late Jagarlamudi Raghuram Naidu represented by her mother and natural guardian Jagarlamudi Hemalatha.
Both the petitioners are residing at door no. 4/6/28/A, Reservoir colony Tirupathi Chittoor district. .....Petitioners/Plaintiffs
And :--
1.Jagarlamudi Anandha Naidu S/o Jagarlamudi Doraswamy naidu (died)
2.Jagarlamudi Kamalamma W/o Jagarlamudi Ananda naidu (died)
3.Jagarlamudi Bhanuprakash Naidu s/o Jagarlamudi Ananda Naidu
4.Jagarlamudi Lokanadha Naidu s/o Jagarlamudi Anandanaidu (died)
All the respondents are residing at door no. 4/6/28/A, Reservoir colony Tirupathi Chittoor district. ....Respondents/Defendants
NOTICE TO RESPONDENT NO.3
Take notice that You the Respondent no. 3 in I.A.No. 148 of 2024 in I.A.No. 37 of 2014 in O.S.No. 4/2014 that the above petition is posted for your appearance on 27-06-2025 at 10-30 A.M,you may appear either in person or by an Advocate before the above Honourable court otherwise the matter will be decided in your absence on the material available on record.
S.SANKARA NAIDU,Mcom, LLB;
Advocate, Naidu buildings,Chittoor.

IN THE COURT OF THE 1ST ADDITIONAL DISTRICT JUDGE OF CHITTOOR.
I.A.No. 149 of 2024
I.A.No. 32 of 2014
O.S.No. 4 /2014

Between :--
1.Jagarlamudi Hemalatha
W/o Late Jagarlamudi Raghuram Naidu
2.Minor Jagarlamudi Harini,
D/o Late Jagarlamudi Raghuram Naidu represented by her mother and natural guardian Jagarlamudi Hemalatha.
Both the petitioners are residing at door no. 4/6/28/A, Reservoir colony Tirupathi Chittoor district. .....Petitioners/Plaintiffs
And :--
1.Jagarlamudi Anandha Naidu S/o Jagarlamudi Doraswamy naidu (died)
2.Jagarlamudi Kamalamma W/o Jagarlamudi Ananda naidu (died)
3.Jagarlamudi Bhanuprakash Naidu s/o Jagarlamudi Ananda Naidu
4.Jagarlamudi Lokanadha Naidu s/o Jagarlamudi Anandanaidu (died)
All the respondents are residing at door no. 4/6/28/A, Reservoir colony Tirupathi Chittoor district. ....Respondents/Defendants
NOTICE TO RESPONDENT NO.3
Take notice that You the Respondent no. 3 in I.A.No. 149 of 2024 in I.A.No. 32 of 2014 in O.S.No. 4/2014 that the above petition is posted for your appearance on 27-06-2025 at 10-30 A.M,you may appear either in person or by an Advocate before the above Honourable court otherwise the matter will be decided in your absence on the material available on record.
S.SANKARA NAIDU,Mcom, LLB;
Advocate, Naidu buildings,Chittoor.

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) :: PAKALA
O.S.No.71 OF 2020

Kanumuri Sravan Kumar, S/o Kumaraswamy Naidu, Nendragunta Village and Post, Pakala Mandal, Tirupati District. ... Plaintiff.
Vs.
P. Pushpalatha. ...Defendant.

SUMMONS TO THE DEFENDANT

To
P. Pushpalatha, W/o P. Jagadesh, Yellampalli Village, Sankarampalli Post, Pakala Mandal, Tirupati District erstwhile Chittoor District.
Please take the suit summons that the above matter is posted to 11.07.2025 for your appearance and you have to appear before the said court on that day, either by yourself or through your Advocate at about 10.30 a.m., or else you will be set exparte and the suit will be proceeded in your absence.
Date of hearing: 11.07.2025.
B.C.REDDEPPA NAIDU,
Advocate, Pakala,
Cell No.9490894793.

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) :: PAKALA
I.A.No.98/2022
O.S.No.45 OF 2022

P. Swetha, W/o P. Pavan Kumar, Penumooru Village, Post and Mandal, Chittoor District.
...Petitioner/ Plaintiff.
Vs.
P. Jagadesh. ... Respondent/Defendant.

NOTICE TO THE RESPONDENT/ DEFENDANT

To,
P. Jagadesh, S/o P. Venkataswamy Naidu, Yellampalli Village, Sankarampalli Post, Pakala Mandal, Tirupati District erstwhile Chittoor District.
Please take the notice that the above petition under Order 38 Rule 5 of C.P.C., is posted to 11.07.2025 for your appearance and you have to appear before the said court on that day, either by yourself or through your Advocate at about 10.30 a.m., or else you will be set exparte and the petition will be proceeded in your absence.
Date of hearing: 11.07.2025.
B.C.REDDEPPA NAIDU,
Advocate, Pakala,
Cell No.9490894793.

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) :: PAKALA
O.S.No.45 OF 2022

P. Swetha, W/o P. Pavan Kumar, Penumooru Village, Post and Mandal, Chittoor District.
...Plaintiff.
Vs.
P. Jagadesh. ...Defendant.

SUMMONS TO THE DEFENDANT

To,
P. Jagadesh, S/o P. Venkataswamy Naidu, Yellampalli Village, Sankarampalli Post, Pakala Mandal, Tirupati District erstwhile Chittoor District.
Please take the suit summons that the above matter is posted to 11.07.2025 for your appearance and you have to appear before the said court on that day, either by yourself or through your Advocate at about 10.30 a.m., or else you will be set exparte and the suit will be proceeded in your absence.
Date of hearing: 11.07.2025.
B.C.REDDEPPA NAIDU,
Advocate, Pakala,
Cell No.9490894793.

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) :: PAKALA
O.S.No.43 OF 2022

P. Swetha, W/o P. Pavan Kumar, Penumooru Village, Post and Mandal, Chittoor District.
...Plaintiff.
Vs.
P. Jagadesh. ...Defendant.

SUMMONS TO THE DEFENDANT

To
P. Jagadesh, S/o P. Venkataswamy Naidu, Yellampalli Village, Sankarampalli Post, Pakala Mandal, Tirupati District erstwhile Chittoor District.
Please take the suit summons that the above matter is posted to 11.07.2025 for your appearance and you have to appear before the said court on that day, either by yourself or through your Advocate at about 10.30 a.m., or else you will be set exparte and the suit will be proceeded in your absence.
Date of hearing: 11.07.2025.
B.C.REDDEPPA NAIDU,
Advocate, Pakala,
Cell No.9490894793.

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION) :: PAKALA
I.A.No.100/2022
O.S.No.43 OF 2022

P. Swetha, W/o P. Pavan Kumar, Penumooru Village, Post and Mandal, Chittoor District.
...Petitioner/ Plaintiff.
Vs.
P. Jagadesh. ... Respondent/Defendant.

NOTICE TO THE RESPONDENT/ DEFENDANT

To,
P. Jagadesh, S/o P. Venkataswamy Naidu, Yellampalli Village, Sankarampalli Post, Pakala Mandal, Tirupati District erstwhile Chittoor District.
Please take the notice that the above petition under Order 38 Rule 5 of C.P.C., is posted to 11.07.2025 for your appearance and you have to appear before the said court on that day, either by yourself or through your Advocate at about 10.30 a.m., or else you will be set exparte and the petition will be proceeded in your absence.
Date of hearing: 11.07.2025.
B.C.REDDEPPA NAIDU,
Advocate, Pakala,
Cell No.9490894793.